కర్నూలు | నంద్యాల
వార్త
17 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు 4

## సకాలంలో రీ సర్వే .. పూర్తి చేయాలి




**: జిల్లాలో మూడు దశల రీ సర్వే పనులు**
**వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని, భూములకు సంబంధించిన మ్యుటేషన్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రీ సర్వే, మ్యుటేషన్ తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్ మొదటి దశలో జిల్లాలో ఎంపికైన 25 గ్రామాల్లో క్లరికల్ సవరణలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని సంబంధిత తహసిల్దార్లను ఆదేశించారు. రెండవ దశలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన 24 గ్రామాల్లో మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేసి ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మ్యుటేషన్‌లో పెండింగ్ లేకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. మూడవ దశలో ప్రారంభమైన 32 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియలో భాగంగా జీటీ (గ్రౌండ్ ట్రూతింగ్) పూర్తిచేయడంతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపల పూర్తిచేయాలని తహసిల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. రీ సర్వే, మ్యుటేషన్ ప్రక్రియల పురోగతిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, తరచుగా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రీ సర్వే ప్రక్రియ ప్రజల భూమి హక్కులకు అత్యంత కీలకమైనదని, ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహించి స్పష్టమైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్ది మంచి ఫలితాలు సాధించాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**ఆళ్లగడ్డ, డిసెంబరు 16, ప్రభాతవార్త:**
జిల్లాలో పదవతరగతి సిలబస్ డిసెంబరులో పూర్తి అవుతుందని అప్పటి నుండి వందరోజుల యాక్షన్ ప్లాన రెడీ అవుతుంది కాబట్టి చదువులో వెనకబడిన విద్యార్థిని విద్యార్థులను గుర్తించి ఈవందరోజులు తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ఉన్నత పాఠశాలను ఆమె అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయం ప్రార్థనలోనే విద్యార్థులకు నేను సాధించగలను అనే గురితో చదవాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి పదవతరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో చదవాలని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో బాధ్యతతో ఉపాధ్యాయులపై వ్యవస్థపై నమ్మకంతో పాఠశాలకు పంపించడం జరుగుతుందని విద్యార్థులను అర్థం చేసుకొని చదువులో వెనకబడిన వారిని బాధ్యతతో తీరి ్చదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వందరోజుల్లో రెగ్యులర్‌తో పాటు ఉదయం ఒకగంట, సాయంత్రం ఒక గంట అదనపు తరగతులు నిర్వహించి విద్యార్థులను తీర్చిదిద్ది మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో శోభా వివేకవతి, ఎంపీడీవో నూర్జహాన్, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, కమిషనర్ కిశోర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ప్రతిపాదనకు..
# మంగళం..!?




**● ప్రజల ఆకాంక్షకు చరమగీతం! ● రాజకీయ నేతల విన్యాసం!**

**దశాబ్దాల ఆదోని ప్రాంత ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలకు ఆదోని జిల్లా ఏర్పాటు ఒక్కటే మార్గమని ఆదోని జిల్లా కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చే అన్ని అర్హతలు ఉన్నాయని జిల్లా సాధన సమితి గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజల్లో చైతన్యం నింపి పోరాట బాటలను ప్రజలను పట్టించింది ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు విడుదలవారీగా రిలే నిరాహార దీక్షలో ర్యాలీలతో ఐదు నియోజకవర్గాలలో ప్రజలను ఉత్తేజపరిచింది ఈ నెల 10న ఆదోని బందును అన్ని వ్యాపార వాణిజ్య కార్మిక విద్యార్థి వర్గాల నుండి విశేష స్పందనతో ఆదోని బందును విజయవంతం చేసింది అయినా పాలకవర్గాలను చలనం అంతంత మాత్రమే దీంతో జేఏసీ అన్ని పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించు కొంటుంది కొంటుంది దీంతో ఆయా రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వం జేఏసీ పిలుపులకు స్పందించడంతో అధికార ప్రతిపక్ష పార్టీలలో జిల్లా సాధన పట్ల కొంతవరకు చలనం వచ్చిందని చెప్పవచ్చు రాజకీయ పార్టీ నేతలు దీక్షాశివరాల్లో ర్యాలీలలో జిల్లా సాధనకు తాము ఎంతవరకైనా తెగించి పోరాడుతామని ఉపన్యాసాలు ఇస్తూ తరువాత ఉద్యమం నీరుగారితే ప్రకటనలు ఇస్తున్నారు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు**



**ఆదోని విద్య డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
ఇప్పటికే ఐదు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు ఆయా పార్టీల ఇన్చార్జులు రాజకీయ ప్రముఖులు దీక్షా శిబిరాలను సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ఉంటుందని ప్రకటించి పత్రికా సమావేశంలో మాత్రం జిల్లా ఏర్పాటు విషయంలో సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు ఇటీవల ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్రెడ్డి పత్రికలకు బహిరంగనే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ఉంచమని తాను ముఖ్యమంత్రిని కోరుతానాన్ని ప్రకటించి సంచలనం సృష్టించారు దీనిపై కూటమిలోని నాయకులు ఖండించకపోవడం ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు తాజాగా స్వయంగా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విభజన ప్రతిపాదనలు చేసినప్పుడు ఆదోని జిల్లా సాధన కమిటీ గాని ఇక్కడి ప్రజాప్రతినిధులు గాని ముఖ్యమంత్రి కి ఎలాంటి జిల్లా ఏర్పాటు ప్రతిపాదనలు వినతి పత్రాలు సమర్పించే సమర్పించలేదని ఇప్పుడు ఆదోని జిల్లా ప్రకటన చేస్తే రాష్ట్రంలో మరిన్ని కొత్త జిల్లాల ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయని ఈ ఇబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లా ఏర్పాటులో ఆచితూచి అడుగు వేస్తుందని తెలిపారు ఆదోని జిల్లా ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని చావు కబురు చల్లగా చెప్పారు దీంతో ఈ ప్రాంత ప్రజలు ప్రస్తుతానికి ఖిల్లా ఏర్పాటుకు మంగళం పాడినట్లు అయిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అలాగే ఆదోని నియోజకవర్గం విభజించమని అసెంబ్లీలోనే కోరానని అలాగే జిల్లా ఏర్పాటు కూడా డిమాండ్ చేశారని చెబుతున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఇప్పటివరకు మండలాలను ఏఏ గ్రామాలుగా గుర్తిస్తారో చెప్పకపోవడం అశాస్త్రీయంగా మండల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన జిల్లా అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని ఆయా గ్రామాల ప్రజలు మండలాల ఏర్పాట్లు తమకు అన్యాయం జరుగుతుందని రోడ్లెక్కుతున్నారు ఈ విషయంలో జిల్లా అధికారులు కానీ ఎలాంటి సమాచారాన్ని ప్రజలకు తెలియ జేయడం లేదు దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆదోని ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమైనందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులలో ప్రత్యేకంగా ఈ ఐదు నియోజకవర్గాల ప్రజల అభివృద్ధికి ఉపయోగపడతాయని ఇటీవల వెనుకబడి వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధుల్లో కూడా అధిక భాగం ఆదోని ప్రాంతానికి నిధులు వస్తాయని దీంతో ఈ ప్రాంత ప్రజలు లాభపడతారని ఆశిస్తున్నారు

## 48వ వార్డును అన్నివిధాలా.. అభివృద్ధి చేస్తున్నాం..!

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని 48వ వార్డును అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం రాత్రి ప్రకాష్ నగర్లోని వి.సి టవర్స్ వద్ద టిడిపి నాయకుడు దేవా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ ఆరాధన వేడుకల్లో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కర్నూలుతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఏసు ప్రభువును వేడుకుంటున్నట్లు చెప్పారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నా మన్నారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 33 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. వార్డు ప్రజలు కూడా మంచి చేసే నాయకులను ఆదరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం తరుపున, తమ టీజీవీ గ్రూప్స్ తరుపున ప్రజలకు సహకారం అందిస్తూనే ఉంటామన్నారు. ఇక ఓర్వకల్లు పారిశ్రామికవాడకు భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగావకాశాలు తప్పకుండా వస్తాయన్నారు.



## నాటకీయ పరిణామాల మధ్య ధర్మవరంకు వరించిన.. అధ్యక్ష పీఠం..!



**నంద్యాల, డిశంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా అధ్యక్ష పదవి ఎన్నికల అధిష్టానం కు తల నొప్పిగా మారింది.. అయితే నిన్న మొన్నటి వరకు న్యాయవాది తులసి రెడ్డి పేరు ఖరారు అయిందని వివిధ ఛానల్ లో చక్కర్లు కొట్టింది.. అయితే ఉన్నట్టుండి మంగళవారం తులసి రెడ్డి పేరు కాదని ధర్మవరపు సుబ్బారెడ్డి పేరు ను ఖరారు చేసింది.. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఇటీవల కొంతకాలంగా అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవి ఎన్నిక కసరత్తు చేసింది. అయితే వైసిపి అధ్యక్ష పదవికి అంతగా పోటీ లేదు కానీ అధికార పార్టీ అయినా తెలుగుదేశం జిల్లా అధ్యక్ష పదవికి పోటీ విపరీతంగా పెరిగింది. దీంతో నంద్యాల జిల్లా అధ్యక్ష ఎన్నిక మారిందని తెలుస్తోంది. ఎందుకంటే రాబోవు స్థానిక సంస్థల మండల పరిషత్ మున్సిపల్ ఎన్నికలను. ఎదుర్కొనవలసి ఉంటుంది. దీంతో వాటిని దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్ష ఎన్నిక చేయాల్సి వచ్చింది. ఇందులో భాగంగా గత నాలుగు ఐదు రోజుల క్రితం ప్రముఖ న్యాయవాది తులసి రెడ్డి పేరు దాదాపు ఖాయం అన్న నేపథ్యంలో.. ప్రచారం జోరుగా అందుకొనగా.. ఉన్నట్టుండి మంగళవారం ప్రచారం కు ముగింపు పలుకుతూ తెరమీదకు ధర్మవరపు సుబ్బారెడ్డి పేరు నమోదు చేయడం జరిగింది. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో ధర్మవరపు సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గం బాధ్యతలు మోశారు ఇక్కడ వైసీపీలో ప్రధాన వ్యక్తిగా ఉన్న అప్పటి మంత్రి బుగ్గనకు దీటుగా నిలబడ్డారు. అలాగే ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో అన్ని తానై మోశారు. దీంతో నాడు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 2024 సాధారణ ఎన్నికలలో డోన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ధర్మవరపు సుబ్బారెడ్డి పేరును లోకేష్ ప్రకటించారు. అయితే ఎన్నికల సమయానికి శీను మారి తెరమీదకు కోట్ల రావడంతో ధర్మవరపు సుబ్బారెడ్డిని పక్కన పెట్టాల్సి వచ్చింది. దీంతో ధర్మవరపు అలక పాన్పు ఎక్కడెంతో .. వారిని బుజ్జగించడానికి నేడు కొందరి మంత్రులతో.. చర్చించి తులసి రెడ్డిని పక్కనపెట్టి ధర్మవరపు సుబ్బారెడ్డిని అధ్యక్ష పదవిని ఖరారు చేసింది

## తాసిల్దారుగా శేష పణి

**ఆదోని డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
ఆదోని తాసిల్దార్ గా శేష పని మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదోని తాసిల్దార్ రమేష్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎమ్మిగనూరులో తాసిల్దార్ గా పనిచేస్తున్న శేష పణి ఆదోని తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఆదోని నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో నన్ను నేరుగా కలవచ్చని తాసిల్దార్ తెలియజేశారు. మధ్య వర్తులను నమ్మి మోసపోకండి అని అన్నారు



## మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పై ఫిర్యాదు చర్యలు తీసుకోవాలని.. ఎస్సీ కమిషన్ ఆదేశం

**నాలుగు సంవత్సరాలుగా సాగుతున్న వివాదం**

**కర్నూలు మాజీ శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆదేశించింది. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు సిఫార్సు చేసింది. ఇప్పటికే హాఫీజ్ ఖాన్ పై కొన్ని వివాదాలు ఉన్న తరుణంలో.. తాజాగా ఎస్సీ కమిషన్ ఆదేశాలు మరింత చర్చనీయాంశమయ్యాయి.**

**కర్నూలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
గత ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ కార్పొరేషన్ కు ఎలక్షన్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో.. కార్పొరేటర్ సీట్ తో పాటు, డిప్యూటీ మేయర్ పదవి ఇప్పిస్తానని తనకు హామీ ఇచ్చాడని బ్యూటీషియన్ శోభారాణి ఆరోపిస్తోంది. అంతేగాక తనకు కార్పొరేటర్ సీటుతోపాటు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేందుకుగాను తన నుంచి 3.7 కోట్లు డబ్బు తీసుకున్నాడని ఆమె చెబుతోంది. అదే క్రమంలో వివిధ కారణాలతో తనతో తాంత్రిక పూజలు సైతం చేయించాడని ఆపై తనపై లైంగిక దాడి కూడా చేశారని శోభారాణి తాజాగా ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు స్పందించిన కమిషన్ హాఫీజ్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ను ఆదేశించింది. ఈ వివాదం చాలా రోజులుగా జరుగుతుంది. తను పదవి కోసమే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలని శోభారాణి చాలా కాలంగా హాఫీజ్ ఖాన్ ను కోరుతున్నారు. ఈ క్రమంలో వారి మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయి. గత నాలుగు సంవత్సరాలుగా సాగుతున్న ఈ వివాదాన్ని పరిష్కరించుకు నేందుకు శోభారాణి ప్రయత్నాలు చేసింది. ఎస్సీ కమిషన్ను ఆశ్రయించింది. మరి ఎస్సీ కమిషన్ సిఫార్సు మేరకు జిల్లా ఎస్పీ ఏం చర్యలు తీసుకుంటారు అనే విషయంపై ఆసక్తి నెలకొంది. కాగా ఇది ఇలా ఉండగా ఆఫీస్ ఖాన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమను సైతం ఇబ్బంది పెట్టాడని మరికొందరు బాధితులు ముందుకు వస్తున్నారు. వారు సైతం వివిధ విచారణ సంస్థలకు ఫిర్యాదు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు. ఏది ఏమైనా హాఫీజ్ ఖాన్ పై ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద.. ఘోర రోడ్డు ప్రమాదం..!

**: ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఢీకొని వ్యక్తి మృతి**

**కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో హోండా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఏపీ39 క్యూఆర్2638 నంబర్ ఉన్న బైక్ వెళ్తున్న వ్యక్తిని, ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన ఏపీ39 డబ్ల్యూ ఏ 5220 వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన చిన్న (మదన్ కుమార్)గా స్థానికులు మృతుడిని గా గుర్తించారు. రాజ్ విహార్ సెంటర్ నుంచి సీ క్యాంపు వైపు వెళ్తుండగా ఈ రెండు నిమిషాలలో ఇల్లు చేరుతామన్న అనుకొని లోపే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం అనంతరం బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు. సమాచారం అందడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతుడు మదన్ కుమార్‌కు ఇద్దరు సంతానం ఉన్నట్లు బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.



## నల్లమల్లలో.. పెద్దపులి టార్గెట్..!?

- : వేటగాళ్ల ఉచ్చులతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు
- : ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ లో పెద్దపులి ఉచ్చులు కలకలం
- : ఇతర రాష్ట్రాల స్మగ్లర్ల పై ప్రత్యేక నిఘా
- : నల్లమల్లలో పెద్దపులికి పొంచి ఉన్న ప్రమాదమా
- : కొత్త టెక్నాలజీ తో నేరా నియంత్రణ చేపట్టేందుకు ఉన్నతాధికారులు








**ఆత్మకూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
నల్లమల్ల పెద్దపులుల అభయారణ్యం దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పవచ్చు టెక్నాలజీ మారిన స్మగ్లర్లు వేటగాళ్ల తీరు మారడం లేదు అడవి సంపద పర్యావరణం వన్యప్రాణుల సంరక్షణ చేయాలని లక్ష్యంతో అటవీ శాఖ అధికారులు 24 గంటలు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు అయితే నల్లమల్ల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లకు వేటగాళ్లకు పెద్దపులి టార్గెట..!? అనే విషయం మరోసారి బట్టబయలు అయిందని చెప్పవచ్చు శ్రీశైలం నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారణ్యంలో అసలు ఏం జరుగుతుంది ఇతర రాష్ట్రాల వన్యప్రాణుల వేటగాళ్లు నల్లమల అడవుల్లో మఖం వేశారా లేక వ్యాపారాల పేరుతో పెద్దపులిని టార్గెట్ చేస్తున్నారా అనే విషయం అటవీ శాఖ అధికారులు అప్రమతమై పెద్దపులికి వేసిన ఉచ్చులను కనిపెట్టి ఆ ఉచ్చులు ఆత్మకూరు డివిజన్ పరిధిలో వివిధ సోషల్ మీడియాలో మంగళవారం జోరుగా వైరల్ గా మారింది ఈ విషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారుల అప్రమత్తమై అన్ని కోణాలలో దర్యాప్తు చేపడుతూ పెద్దపులికి పొంచి ఉన్న పెను ప్రమాదాన్ని ముందస్తుగానే అంచన వేసి వేటగాళ్లు స్మగ్లర్ల కదలికలపై అటవీశాఖ ప్రత్యేక నిగా ఉంచినట్లు విశ్వసనీయమైన వర్గాల సమాచారం వరుసగా ఏదో ఒక రూపంలో మృతు ఘోష పడుతూనే ఉన్న పెద్దపులి, చిరుతపులుల చర్మాలతో వ్యాపారాలు ముఠాను అటవీశాఖ అధికారులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి చిరుత పులి గోర్లు చర్మాలు స్వాధీనం చేసుకున్న సంఘటన మరువక ముందే నల్లమల లో మరో సంఘటన నల్లమల లో పెద్దపులి టార్గెట్... అనే విషయం బట్టబయలు అయింది అటవీ శాఖ అధికారులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తూ గతంలో వన్యప్రాణులను వేటాడి చంపిన పాత నేరగాళ్ల కదలికలపై మరోసారి అటవీశాఖ అధికార యంత్రాంగం ప్రత్యేక నిగా ఉంచింది నల్లమల అడవి ప్రాంతంలో వన్యప్రాణులు అడవి సంపద పర్యావరణం పై ప్రజలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ అడవులను ప్రజలే రక్షించుకోనే బాధ్యత ప్రజలకు ఉంటుందని ఆ శాఖ అధికారులు చెప్పడం మనం వినే ఉంటాం అయితే ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో గత నాలుగు రోజుల క్రితం పెద్దపులి కోసం వేసిన ఉచ్చులు మరోసారి కలకలం రేపాయి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్ పరిధిలో ఆత్మకూరు శ్రీశైలం నాగులూటి బైర్లూటి...

## పట్టణంలో డ్రగ్స్‌కు సంభంధించిన అల్ఫోజోలం కలకలం

**– పోలీసుల అదుపులో నలుగురు ?**

**నందికొట్కూరు,డిసెంబరు 16,ప్రభాతవార్త:**
పట్టణంలోని మద్దూరు సుబ్బారెడ్డి నగర్‌లో చైతన్య పాఠశాల సమీపంలో ఉన్న ఇంటిలో డ్రగ్స్ తయారికి ఉపయోగించే అల్ఫోజలం బాటిళ్ళు బయటపడడంతో పెద్ద కలకలం రేపింది. భవనంలో నార్కోటిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. భవనాన్ని అద్దెకు తీసుకొని డ్రగ్స్‌కు సంభంధించిన ఆల్ఫోజోలం తయారీ ఘటనపై పోలీసులు నలుగురుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. గత కొంత కాలంగా ఈ వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా జరుగుతుండడంతో పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం డ్రడగ్స్ తయారీ కేంద్రంపై తెలంగాణ నార్కోటిక్ పోలీసులు మెరుపుదాడి చేసి నలుగురుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వీరికి డ్రగ్స్ తయారిపై అంతరాష్ట్ర నెట్‌వర్క్ ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలో డ్రగ్స్ తయారు అవుతున్నదని తెలిసి ప్రజలు తీవ్రవంగా చర్చించుకుంటున్నారు. పూర్తి వివరాలు తెలిపేందుకు కొంత సమయం పడుతుందని పోలీసులు తెలిపారు.



# విద్యుత్‌నుఆదా చేద్దాం..బావితరాలకు బాసటగా నిలుద్దాం..!

**కోవెలకుంట్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మనము నిత్యము ఇంట్లో వాడే విద్యుత్ బల్బుల కంటే యల్‌విడి బల్బులు వాడామంటే విద్యుత్ చాలా అదా అవుతుందని దాని వల్ల రాబోవు బావితరాల వారికి బాసటగా నిలిచినట్లు అవుతుందని విద్యుత్ ఎడిఈ సతీస్‌కుమారరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారము కోవెలకుంట్ల పట్టణంలో విద్యుత్‌ను అదా చేయడము అనే కార్యక్రమముపై ఎఈ రాంమోహన్ సారథ్యముతో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ విద్యుత్ కార్యాలయం వద్దనుండి అర్టిసి బస్టాండు, పంచాయతీసర్కిల్ సంతమార్కెట్, గాందీసెంటరు, అంకాలమ్మగుడి, యల్‌యంకాంపొండు మీదుగా జమ్మలమడుగు చౌరస్తా మీదుగా సాగింది. ఈర్యాలీలోపాల్గొన్న ఎడిఈ సతీష్‌కుమారరెడ్డి మాట్లాడుతూ మనము నిత్యము విద్యుత్‌ను వాడుతున్నామని అందులో



అదాచేయడము ఎలా అను మానము మీకు రావచ్చు కాఇన అదా చేయడానిక పలు మార్గాలున్నాయన్నారు. ముఖ్యంగా ఇంట్లోలేదా అఫీసుల్లో మీకు అవసరము లేనప్పుడు తప్పనిరిగా లైట్లు, ప్యాన్‌లు అపి వేయాలన్నారు. పగలి పూట వీలైనంత వరకు కిటీకీలు తెరిచి ఉంచడము వల్ల లైట్లు, ప్యాన్‌లు వాడకము తగ్గుతుందన్నారు. మరింత కాంతి కోసం గోడలకు తెలుపు లాంటి లేద రంగులను వేస్తే ఈ ఇల్లు కాంతి వంతము ఉంటుందన్నారు.సహజముగా మనం ఇంట్లో వాడే బల్బులో 30శాతము 401శాతము ప్యాన్లుకు 15శాతము ఫ్రిడ్జులు 10నుంచి 20శాతము లైట్లు మిగతావి టివీ కంప్యూటరు లాంటి వాటికి వినయోగిస్తున్నా మన్నారు. బిల్లు అదికముగ వస్తుందా. 5స్టార్‌రేటెడ్ గృహోపరకరణాలు మరియు ఎల్‌ఈడి బల్బులు వాడము వల్ల కరెంటు బిల్లుచాలా తగ్గడమే కాకుండా కాలుష్యము కూడా బాగా తగ్గుతుం దన్నారు. మనం అదా చేసే విద్యుత్ ఒక రైతుకో ఒక కర్మాగారానికో ఉపయోగపడితిరగి ఒక వస్తేవు లేదా అహారంరపములో మనకే చేరుతుందని చెప్పారు. ముఖ్యంగా కరెంటు లోడుఎక్కుగా ఉండే సమయాల్లో అంటే ప్రొదున్న 54నుంచి 9మరియు సాయంత్రము 6నుండి 10వరకు అత్యవసర పనులకు మాత్రమే విద్యుత్‌ను వాడి పొదుపు చేయాలన్నారు. ఇలా విద్యుత్‌ను అదా చేయడముతో మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లమల్లలో.. పెద్దపులి టార్గెట్..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** వెలుగోడు రేంజ్ లతోపాటు యాంటీ పోచింగ్ స్క్వాడ్ రేంజర్లు అన్వేషణ ప్రారంభించారు చేపల వేట పేరుతో నిషేధమైన అటవీ రిజర్వులో అలవివలలతో వల ఉచ్చులతో వేట..! శ్రీశైలం నాగార్జునసాగర్ పెద్ద పులుల అభయారణ్యం పరిధిలో టైగర్ రిజర్వు నిషేధమైన ప్రదేశాలలో చేపల వేట కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని అటవీ శాఖ ఉన్నత అధికారులు ఇదివరకే హెచ్చరికలు జారీ చేశారు అలవివలలా పేరుతో ఇతర జిల్లాలకు చెందిన కొందరు వ్యాపారులు చేపల వేటతో యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు ఈ నేపథ్యంలోనే వలల ఉచ్చులతో వన్యప్రాణులను వేటాడేం దుకు వేటగాళ్లు ఉంచిన అటవీ శాఖ అధికారులు ఇదివరకే స్వాధీనం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే ఏది ఏమైనప్పటికీ నల్లమల్ల పెద్ద పులుల అభయరన్యంలో టైగర్ రిజర్వులో నిషేధమైన ప్రదేశాలలో చేపల వేటగాళ్లు తిరుగుతున్నారా.. వన్యప్రానుల స్మగ్లర్లు వేటగాళ్లు తిరుగుతున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది ఈ విషయంపై ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావోతో ప్రభాతవార్త మాట్లాడగా నల్లమల అడవి దేశంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన అని ఆ అడవిలో ఎన్నో వన్యప్రాణులు ఆవాసం నిలయంగా మారిందని తెలియజేశారు మంగళవారం పట్టణంలోని వన్యప్రాణి విభాగం కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో మాట్లాడుతూ.. అటవీ చట్టాల హక్కులను కాలరాశి వన్యప్రాణులను వేటాడినా చంపిన ఎంతటి వారిపై నైనా చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు అటవీ శాఖ అధికారుల అనుమతులు లేకుండా అడవిలోకి ప్రవేశిస్తే శిక్ష తప్పదని వివరించారు అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు స్మగ్లర్లు వన్యప్రానుల వేటగాళ్లపై కదలికలపై నిగావుంచి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచి సరైన సమాచారం అందించిన వారికి ప్రత్యేక రివార్డు అందించే విధంగా అటవీశాఖ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలియజేశారు

## కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

**వెల్దుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**




హమాలి, ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాక్రిష్ణ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి మోటారువర్కర్స్ యూనియన్, హమాలీ యూనియన్ (సిఐటియు) కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు జెండాలను ఆయన ఎగురవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లను మార్చి కార్మికచట్టాలలోని సారాన్ని తగ్గించారన్నారు. డిసెంబర్31 నుంచి జనవరి4వరకు విశాఖపట్న ంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు కార్మికులంతా హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మారెప్ప,మండల కార్యదర్శి రాజు, నాయకులు రాముడు,బజారు హమాలీ యూనియన్ నాయకులు చిన్నయేసు,సత్యం,పాపారాయుడు,పెద్ద ఏసు పాల్గొన్నారు.

## వెల్దుర్తి శాఖాగ్రంథాలయంలో రైతులకు సన్మానం

**– రైతులకు రూ.5వేల రుపాయల ఫించన్‌ను ఇవ్వాలి..**

**వెల్దుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**



వెల్దుర్తి శాఖాగ్రంథాలయంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల రైతులకు వైద్యంగిడ్డయ్య సాహితి పురస్కార కమిటీ సభ్యులు శాలువ, పూలమాలలతో సన్మానం చేశారు. వైద్యంగిడ్డయ్య కుటుంబీకులు రామా నాయుడు, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఆధ్వర్యంలో వైద్యంగిడ్డయ్య, వైద్యం చిన్నమ్మల జ్ఞాపకార్థం నిరుపేదలకు దుప్పట్లు,చీరలను పంపిణీ చేశారు. మూగజీవాలకు పండ్లు అందజేశారు.వారు మాట్లాడుతూ మండలంలోని సూదేపల్లి గ్రామానికి చెందిన వైద్యం గిడ్డయ్య ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి ఉన్న పొలాన్ని పదింతలు చేశాడన్నారు. నేటి రైతులు ఆయనను ఆదర్శంగా చేసుకోవాలన్నారు.అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టితో రైతులు తీవ్రంగా నష్టాన్ని చవిచూస్తున్నారన్నారు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.5వేల రుపాయలు ఫించన్‌ను అందజేయాలన్నారు.కష్టకాలంలో ఉన్న రైతులకు తమ వంతుగా ప్రతిఒక్కరు సహాయసహాకారాలు అందించాలన్నారు. వైద్యంగిడ్డయ్య కుటుంబీకులు రామానాయుడు, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, సొసైటీ సభ్యులు ఈశ్వరయ్య, అంజన్న, రామాంజనేయశెట్టి, రమేష్, పామయ్య, శాంతకుమార్ పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

**– ఏఈవో**

**మహానంది, డిసెంబరు 16, ప్రభాతవార్తః**



మహానంది దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, శానిటేషన్‌సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఏఈవో మధు కోరారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలతో కలియతిరిగారు. ఏజేన్సీ ఉద్యోగులు ఏవరికి కేటాయించిన పరిధిలో వారు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలనా న్నరు. ఏవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతులు ఆధునిక పద్ధతుల పాటించాలని -ఏవో

**మహానంది, డిసెంబరు 16, ప్రభాతవార్తః**



రైతులు వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి కోరారు. మంగళవారం గాజులపల్లెలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో రబీ 2025కు సంబంధించి పంట నమోదు కార్య క్రమం చేస్తున్నామని రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి తాము వేసిన పంటలు పంట నమోదు చేయించుకోవాలన్నారు. కౌలుకార్డు తీసుకున్న రైతులకు వారిపేరుమీద పంట నమోదుచేయడం జరుగుతుందని ఏవరైనా కౌలు రైతులు ఉంటే సంబంధిత ఆర్‌ఎస్‌కే సిబ్బందిని కానీ, విఆర్వోను కలిసి సీసీఆర్‌సి కార్డులు తీసుకోవాలనా న్నరు. జీవన ఎరువులు అధికంగా వాడి యూరియా ఎరువులను తగ్గించుకోవాలని తద్వారా భూమి కర్బనశాతాన్ని, సూక్ష్మజీవులు పెంచుకోవడం ద్వారా నేలను సారవంతం చేసుకోవచ్చన్నారు. వరిలో పైపాటుగా బాస్వర ఎరువులు వాడరాదని రైతులకు తెలిపారు. ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరిపంటలోవేయాలని అదేవిధంగా జింక్‌సల్ఫేట్‌ను బాస్వర ఎరువులతో కలిపివాదరదన్నారు. దుక్కిలో పోటాషం ఎరువులు వాడాలన్నారు. పార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని భవిష్యత్తులో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున న రైతులకు మాత్రమే వ్యవసాయ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యానశాఖాధికారి విశ్వద, వెటర్నిరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 21న జరిగే పల్సుపోలాయోను విజయవంతం చేయండి

**కోవెలకుంట్ల, డిశంబరు 16,ప్రభాతవార్త**



ఈనెల 21వ తేది జరిగే పల్సుపోలియో కార్యక్రమంము విజయవంతము చేయాలని యంపిడిఓ వరప్రసాదరావు కోరారు. మంగళ వారము యంపిడిఓ కార్యా లయంల అరోగ్య సిబ్బందితోమసమీక్ష సమా వేషము నిర్వహించారు. ఇందులో కోవెలకుంట్ల, రేవనూరు,మాయలూరు అరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ తీగలపై గాలిపటాలు పడితే ప్రమాదం

**– విద్యుత్ డీఈ ఎం.పురుషోత్తం**

**ఆదోనిలీగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త;**



విద్యుత్ స్తంభాలకు సంబంధించిన విద్యుత్ తీగలపై పిల్లలు ఆడుకునే గాలి పటాలు పడితే ప్రమాదాలు జరుగుతాయని ఆదోని విద్యుత్ శాఖ డీఈఈ ఎం.పురుషోత్తం, డీ1 కార్యాలయం ఇన్‌చార్జి ఏఈ లోకేష్‌లు అన్నారు. గత రెండు రోజులుగా పిల్లలు సరదాగా ఆడుకునే గాలిపటాలు విద్యుత్ స్తంభాలపైన ఉన్న తీగలపై పడడంతో వాటిని సిబ్బందితో పైకి ఎక్కించి తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ ఆ గాలి పటాలై గానీ, దానికి ఉన్న దారం ద్వారా గానీ తడిచినట్లయితే నెమ్ము వచ్చి వైర్లు ఎర్త్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. దీంతో విద్యుత్ ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. డీ1 కార్లాయ ఆపరేటర్ కె.రవికుమార్, సిబ్బంది పలు చోట్ల తీగలపై ఉన్న గాలి పటాలను, దారాన్ని తొలగించే చర్యలు చేపట్టారు. పిల్లలు తాము సరదాగా ఆడుకునే గాలి పటాలు విద్యుత్ తీగలపై పడకుండా చూసుకోవాలన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

**– ఆలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి చిరంజీవి**

**దేవనకొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త;**



లబ్ధిదారులు ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి (హౌసింగ్ పీడీ) చిరంజీవి అన్నారు. మండలంలోని తెర్నెకల్, కొత్తపేటలోని గృహ నిర్మాణ లబ్ధిదారులను మంగళవారం ఆయన కలిశారు. ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. త్వరగా ఇంటి నిర్మాణం పనులను పూర్తి చేసుకోవలన్నారు. తెర్నెకల్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కొత్తపేటలోని ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. ఈయన వెంట ఎంపీడీఓ జ్యోతి, హౌసింగ్ ఏఈ అనిరుద్‌బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 21న చేపట్టే పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**దేవనకొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త;** 21న చేపట్టే పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం దేవనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియోపై మండల వైద్యాధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘురామిరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, మొదటిరోజు బూత్ వైజ్‌గా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. పిల్లల ఎడమ చేతికి చిటికెన వేలుపై మార్కర్ ద్వారా గుర్తు పెట్టాలన్నారు. మరుసటిరోజు ఇంటింటికి మార్కింగ్ వేసే విధానం గురించి శిక్షణా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే వ్యాక్సిన్‌ను ఏ దశలో వాడాలో, ఏ దశలో వాడరాదో వ్యాక్సిన్ వేయాలో మానిటర్ గురించి వివరించారు. పల్స్ పోలియో గురించి మండల ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, మండలంలో పుట్టిన బిడ్డ మొదలు, 5 సంవత్సరాల్లోపు పిల్లలు 7324 మంది ఉన్నారన్నారు. వీరందరికీ 55 బూత్ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మిగిలిన పిల్లలకు 22వ తేదీన, 23వ తేదీన సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 234 మంది వైద్య సిబ్బంది పాల్గొంటారన్నారు. వైద్యులు వెంకటేశ్వర్లు, కళ్యాణ్, సీహెచ్‌ఓ భాగ్యలక్ష్మి, ఎంపీహెచ్‌ఓ రంగస్వామి, సూపర్‌వైజర్‌లు మద్దిలేటి, జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేను పగడ్బందీగా చేయాలి

**– ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, డిసెంబరు 16, ప్రభాతవార్త;**



యూనిఫై ఫ్యామిలీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మి సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యూనిఫై ఫ్యామిలీ సర్వేపై సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు వారి వృత్తి, ఆస్తి వివరాలు నమోదు చేయాలన్నారు. అలాగే పీ4 సర్వే, ఇంటింటి సర్వే తదితర సర్వేలను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర ్లయయు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, ఆయా సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

**– వైద్యాధికారులు మసూద్‌వలి, తిమ్మన్న**

**హాలహర్వి, డిసెంబరు 16, ప్రభాతవార్త;**

ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హాలహర్వి వైద్యాధికారులు మసూద్‌వలి, తిమ్మన్నలు అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని సూచించారు. మండంలోని హాలహర్వి పీహెచ్‌సీ పరిధిలో 25 పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 3212 మంది పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. అర్ధగేరి పీహెచ్‌సీ పరిధిలో 17 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 2500 మంది ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులను గుర్తించామన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. 22, 23వ తేదీల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సుగుణ, అబ్రహం, ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చెయ్యండి

**క్రిష్ణగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

పల్స్ కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని వైద్యాధికారులు సురేశుకుమార్,వరప్రసాదు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పల్స్‌పోలియో వేయు విధానంపై ఆరోగ్యకార్యకర్తలకు వాలీంటర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాక్సిన్‌ను ఎలా భద్రపరచాలి చుక్కల ఎలా వేయాలి విధానంను వివరించారు. మండలం లోని 36 గ్రామాలకు గాను 53 భూతులను ఏర్పాటు చేశామన్నారు.0నుంచి 5సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు 5176 మంది పిల్లలున్నారు. 5రూట్లు ఏర్పాటు చేశామన్నారు.21.12.2025 ఆదివారం రోజు ప్రతి ఇంటికి వెళ్లి వాక బు చేశామన్నారు.ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.



## జనవరి 1న ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర

**– ముత్యాలమ్మవ్వ వారికి ప్రత్యేక పూజలు**



**మద్దికెర, డిసెంబరు 16, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాలలోని ముత్యాలమ్మవ్వపేటలో వెలిసిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వకు మంగళవారం ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల సమస్యలను ఆలయ ప్రధాన పూజారి అడిగి తెలుసుకున్నారు.

**– జనవరి 1న ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర**

కొత్త ఏడాది జనవరి 1వ తేదీన గుంతకల్ జి.కొట్టాలోని ముత్యాలమ్మవ్వ ఆలయం నుంచి ఆంజనేయస్వామి వేషధారణలో ముత్యాల గంగరాజుస్వామి పాదయాత్రగా కసాపురం ఆంజనేయస్వామి ఆలయంకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తులు ఆంజనేయస్వామి జెండాను చేతపట్టుకుని పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంజనేయస్వామి వేషధారణలో రాతిగుండు ఎత్తి తన భక్తిని గంగరాజుస్వామి చాటుకోనున్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని, శుభం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

## మహిళలు ఆర్థికంగా అన్నిరంగాల్లో అబివృద్ధి చెందాలి

**కోవెలకుంట్ల, డిశంబరు 16, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం మహిళఅ అభ్యున్నతి కోసం కోట్లు ఖర్చు చేస్తుందని వారు అర్థికంగా బలపడటమే కాకుండా అన్ని రంగాల్లో రానించాలని డిఅర్‌ఎ పిడివైబి.శ్రీదరరెడ్డి కోరారు. మంగళవారము స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు సారథ్యలో విజన్‌బిల్డింగ్ శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో పాల్గొన్నడిఅర్‌డిఎ పిడి శ్రీదరరెడ్డి మాట్లాడుతూ మహిళలు అర్థికంగా సమాజికంగా పలు రంగాల్లో అబివృద్ధి చెండాలని ప్రతిఒక్కరు తీసుకుననప రుణాలు వారి వారి జీవనోపాదుల నిమిత్తం ఉపయోగించుకుని అబివృద్ధి చెందాలని కోరారు. అదే విదముగా ఈయొక్క విజన్ బిల్డింగ్ నందు 2026=2027ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి. అందులో బాగంగా ఎనిమిది రకాల అంశాలల్లో బర్జెట్ ప్రణాళికలుతయారు చేసుకోవాలని చెప్పారు. అరోగ్య, విద్య, వ్యవసాయం, పశుపోషణ, అస్తుల సృష్టి, సుస్థిర జీవనోపాదుల, సామాజిక భద్రత, ప్రవర్తన మార్పు పలు అంశాల చేసుకోవాలన్నారు. అదే విదముగా ప్రతి ఒక్కరు ప్రవేటు సంస్థలైన మైక్రో సంస్థల బారీన పడకుండా ప్రతి సభ్యురాలు లతక్కువ వడ్డీకి జీవనోపాదుల ద్వారా ఎక్కువ ప్రయోజనము పొందాలని చెప్పారు. నంద్యాల జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాజెక్టుమేనేజరు హనుమాన్‌నాయక్, ట్రైనరు అంజనమ్మ, ఎపియం పుణ్యవతి అన్ని మండలాల కోఅర్డినేటర్లు పాల్గొన్నారు.

## 18న ప్రత్యేక విద్యుత్ అదాలత్ కోవెలకుంట్లలో

**నంద్యాల, డిశంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల జిల్లా నంద్యాల డివిజన్ పరిదిలో వినియోగదారుల సమస్యల పరిష్కారరార్థము 18నప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్పిడిసీయల్ ఇంజనీరు శ్రీనివాసరెడ్డి చెప్పారు. మంగళవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో ఉన్నవినియోదారుల సమస్యల పరిష్కారమునకు ఈ నెల 18వ తేది అక్కడనే మద్యహ్నాము 3గంటల నుండి సాయంత్రము 5గంటల వరకు నిర్వ హించడము జరుగుతుందని చెప్పారు.ఈ అదాలత్‌కు చైర్ పర్సన్ వి.శ్రీనివాసఅంజనేయుమూర్తి రిటైంద్ జడ్జ్ అర్థిక సభ్యులు జి.మదు కుమారు సాంకేతిక సభ్యులు డబ్ల్యూవిజయలక్ష్మి హాజరు అవుతారని డిఈఈ చెప్పారు. నంద్యాల డివిజన్‌లోని అన్ని మండలలకు చెందిన పెండింగు సమస్యల పరిష్కారానికి ఈ విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిష్కారముకానివిద్యుత్ సంబందిత సమస్యలు గల వినియోగదారులు రాత పూర్వకముగా పిర్యాదులతో హాజరు కావాలని చెప్పారు.

## జనరల్ డ్యూటీ అటెండెంట్ ఎంపిక జాబితా విడుదల

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

కర్నూలులో ఏర్పాటు చేసిన రాష్ట్ర క్యాన్సర్ సంస్థలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి, 29012024 తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ నెం.01ప్రకారం జనరల్ డ్యూటీ అటెండెంట్ పోస్టుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 21 ఖాళీలకు గాను 1:2 నిష్పత్తి విధానంలో దశ-2 ఎంపిక జాబితాను విడుదల చేశారు. ఈ ఎంపిక జాబితాను కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రచురించారు. ఎంపికైన అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లు మరియు ఒక సెట్ నకలు ప్రతులతో 19 మరియు 20 తేదీలలో ఉదయం 10.30 గంటలకు కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం, కర్నూలు నందు నిర్వహించబడే సర్టిఫికెట్ పరిశీలనకు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా తెలియజేయబడింది. నిర్దేశించిన తేదీలలో హాజరు కాని అభ్యర్థుల ఎంపిక రద్దు చేయబడుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ఆదోని ని జిల్లాగా ప్రకటించాలి..!

**ఎమ్మిగనూరు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**




పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎదురుగా ఆదోని జిల్లా సాధన సమతి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని ఏడవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చేపట్టిన వాళ్లకు సంఘీభావంగా వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు రుద్ర గౌడ్,వైఎస్ఆర్సీపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డి మద్దతు తెలిపారు . మంగళవారం ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటిస్తే అభివృద్ధి చెందుతుందని, వాటర్, రైల్వే, పరిశ్రమలు, రెండవ ముంబాయిగా పిలువబడే,అలాగే ఐదు నియోజకవర్గాలకు అందుబాటులో ఉండటం వలన అభివృద్ధి చెందుతుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు.కాబట్టి ఆదోని జిల్లాగా ప్రకటించేంతవరకు ఈ పోరాటం ఆగదని వారన్నారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి నాయకులు,విద్యార్థి సంఘాల ఐక్యవేదిక, వామపక్షాలు, నాయకులు పాల్గొన్నారు.

## విత్తనశుద్ధి తప్పనిసరి



**కొత్తపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్తః** రబీ సీజన్‌లో విత్తనాలు వేసే రైతులందరు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం రైతులకు సూచించారు. ఆమె మంగళవారం కొత్తపల్లి, వీరాపురంలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. మినుము, కంది పంటను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేయడం వల్ల రసం పీల్చే పురుగుల బారీ నుండి మొక్కలను కాపాడుకోవచ్చని మొక్కల ఆరోగ్యంగా మొలకెత్తి వాటి మనగడ రేటు పెరుగుతుంది. ఆరోగ్యకరమైన మొక్కలు మెరుగైన పెరుగుదల వల్లఆధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అనంతరం కంది, మినుములో వచ్చే తెగుళ్ల వాటి సస్యరక్షన పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, నాగశ్రీ, రైతుసేవా సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం బోధనలు ప్రపంచానికి ఆదర్శం

**– బ్రహ్మానందాచారి**

**బనగానపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్తః**



మండలంలోని చెరువుపల్లె ఉర్దు పాఠశాల యందు శ్రీజేకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీజేఎస్ఎస్ బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మనం పౌండేషన్ అధ్యక్షులు చక్రవర్తి సహకారంతో విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు. అలాగే అబ్దుల్ కలాం విశిష్టతపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, మొదట అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం బ్రహ్మానందాచారి మాట్లాడుతూ అబ్దుల్ కలాం బోధనలు ప్రపంచానికి ఆదర్శమని చదువుకు ధనిక, పేద అనే తేడా లేదని కష్టపడితే దేనినైనా సాధివచ్చవని నిరూపించిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని ఆయన అన్నారు. ఉర్దుపాఠశాల హెచ్‌ఎం జి నిషార్ అహ్మద్ మాట్లాడుతూ కార్యక్రమ దాత అయిన లాయర్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు. విద్య విశిష్టత ప్రభుత్వం కల్పించే సదుపాయాలు వివరించారు. అనంతరం రాత పుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ ఉశేన్, బాష, రహిం, సుబ్బరాయుడు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే వ్యాక్సినేటర్లకు శిక్షణ




**కర్నూలు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ ఎస్. శైలేష్ కుమార్ మరియు డాక్టర్ బి. మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే వ్యాక్సినేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని కల్లూరు ప్రాథమిక వైద్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం.ఎల్.హెచ్.పి./సి. హెచ్.ఓలకు ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు పల్స్ పోలియో కార్యక్రమం కొరకు తీసుకొనవలసినటువంటి జాగ్రత్తలను, విధులను ఆదివారం జరగబోయే పల్స్ పోలే కార్యక్రమానికి ముందుగానే ఐదు సంవత్సరాల లోపల వయసు గల పిల్లల ఇళ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు పల్స్ పోలియో కార్యక్రమ గురించి తెలియజేసి తప్పనిసరిగా తమ పిల్లలను ఆదివారం పల్స్ పోలియో కేంద్రానికి తీసుకొని రావాల్సిందిగా వారికి ఆరోగ్య విద్యను అందించాలని, శనివారం పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ కూడా నిర్వహించాలని తెలిపారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో బూతులో నలుగురు సభ్యులు నిర్వహించ వలసిన విధులను, అదేవిధంగా సోమవారం మంగళవారం ఇంటింటికి తిరిగి ఎవరైనా పిల్లలు పోలియో చుక్కలు వేసుకోకుంటే వారికి పోలియో చుక్కలు వేసి, ఇళ్లకు మార్కింగ్ వేయవలయునని తద్వారా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్.బి. నారాయణమ్మ, సూపర్వైజర్లు బి. మంజుల, ఎన్. డి. సంపత్ కుమార్, ఆర్ .సత్యం పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి..



**కర్నూలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని రూపకల్పన చేస్తున్నామని నిన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ అనే బిల్లును తీసుకువచ్చి పేదల కడుపులు కాల్చే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని ఈ చర్యను తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఏమీ లేవని అవి మెరుగుపడ్డాయని పార్లమెంట్లో చెప్పడం చాలా దుర్మార్గమైన చర్యని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 2022 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన పార్లమెంటరీ కమిటీ సూచించిన సిఫార్సులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదని, 150 పని దినాలు పెంపు, కూలి రేట్లు పెంపుదల వాటిని పక్కన పెట్టిందన్నారు. ఈ చట్టాన్ని రాను రాను ఎత్తివేసే దిశగా రాష్ట్రాలపై పెను భారం మోపే విధంగా 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాల భరించాలనడం మోడీ ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తున్నదన్నారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ కూలీలు, పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, ఇంకా వలసలు తీవ్రమయ్యే పరిస్థితులు లేకపోలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థిక భారం కూడా పడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా నోరు మెదిపి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం భవిష్యత్తులో వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు ఇతర ప్రజా సంఘాలను కూడగట్టి ఐక్య ఉద్యమాలు చేస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉచితంగా మైక్‌సెట్ అందించిన పూర్వపు విద్యార్థినీ..

**పగిడ్యాల, డిశంబరు 16, ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం ప్రాతకోట జెడ్పీపాఠశాలకు పూర్వపు విద్యార్థినీ క్యాతరమాను జయంతి రూ.30 వేల విలువచేసే మైక్‌సెట్‌ను ఉచితంగా పాఠశాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయులకు జయంతి తల్లిదండ్రులు కె.మహేశ్వరమ్మ, శివన్నలు అందజేసినట్లు తెలుగు ఉపాధ్యాయులు స్వామినాథం మంగళవారం తెలిపారు. జయంతి 6వతరగతి నుండి 10వతరగతి వరకు పాఠశాలలో విద్యనుఅభ్యషించింది. 2025 డిఎస్సీలో ఎస్‌జిటి ఉపాధ్యాయురాలుగా ఎంపికై పాములపాడు మండలం కృష్ణానగర్ పాఠశాలలో విదులు నిర్వహిస్తున్నారు. ప్రాతకోట జెడ్పీపాఠశాలలో నాడు ఉపాధ్యాయుల విద్యా, తోపాటు క్రమశిక్షణ నేర్పించిన కారణంగా ఉపాధ్యాయురాలుగా ఎంపికైనా పాఠశాలలపై ఉన్న మమకారం ఉపాధ్యాయులపట్ల ఉన్న గౌరవంతో పాఠశాలకు మైక్‌సెట్ అందించిన జయంతిని అభినందిసూ ్త వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దుశ్శాలువా కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానించడం జరిగిందనీ తెలుగు ఉపాధ్యాయులు స్వామినాథం తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహన



**పాములపాడు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీబీ సూపర్‌వైజర్ చెరకు రవికుమార్, సూపర్‌వైజర్ మద్దయ్యలు విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని పదిరోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం, చాతిలోనొప్పి వంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలో ఉండే ప్రభుత్వ వైద్యశాల నందు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అనంతరం చికిత్స పొందాలన్నారు. క్షయవ్యాధి తొలిదశలోనే గుర్తిస్తే రూ.3 వేలు విలువచేసే పరీక్షచేసే పరికరాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వ్యక్తిగత పరి శుభ్రత, రక్తహీనత, పోషకాహార విలువలు, గుండెకు సంబంధించిన వ్యాధులు, మలేరియా, టైఫాయిడ్ వివిధవ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఆరోగ్యకార్యకర్తలు అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు



**కర్నూలు విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన అనంతపురం వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహించబడ్డాయి. ఈపోటీల్లో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన తృతీయసంవత్సరం విద్యార్థి బి దరణి జానపద నృత్యంలో, ఎం మగ్రిస్వామి కథక్ నృత్యంలో టి సుదేష్ణ కూచిపూడి నృత్యంలో, బి హిమబిందు భరతనాట్యంలో విజేతలై బంగారు పథకాలు పొంది జాతీయస్థాయిలో ఎన్నుకోవడం జరిగింది. క్లస్టర్ యూనివర్శిటి వైస్ చాన్సులర్ ఆచార్య వెంకటబసవరావు, కళాశాల ప్రిన్సిపాల్, క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## రబీసాగు వేళ ఆర్థికసంక్షోభంలో రైతులు

**నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రీసర్వే గ్రామాల్లో రైతులకు క్రాప్ లోన్లు నిలిపివేయడంపై రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాసుబుక్కులు లేకుండా రుణాలు ఇవ్వలేమంటున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు చెప్పడంతో రబీసాగులో రైతులు ఆర్థిక ఇబ బ్బందుల్లో పడ్డారు. పాత పట్టాలు చెల్లవంటూన్న బ్యాంకు అధికారులు. ప్రభుత్వం జాప్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత రికార్డుల ఆధారంగా లోన్లు ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్‌చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. రీసర్వే గ్రామాల్లో క్రాప్ లోన్లకు బ్రేక్‌పడ్డట్లేనా అని పాసు బుక్కుల జాప్యంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు తెలెత్తుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుల కఠిన నిబంధనల వల్ల రబీసాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. జిల్లా సర్వోన్నత అధికారి బ్యాంకు అధికారులతో మాట్లాడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల వారు కోరుతున్నారు.

## సమయపాలన పాటించకుంటే చర్యలు

**చాగలమ ర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



సచివాలయ ఉద్యోగుల సమయపాలన పాటించకుండా చర్యలు తప్పవని జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎంపీడీవో తారకేశ్వరీ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు సచివాలయాన్ని ఆమె అకస్మికంగా తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది అటెండెన్స తప్పనిసరిగా వేయాలని ఎక్కడికైనా విధుల నిమిత్తం వెళ్లెసమయంలో మూమెంట్ రిజిస్ట్రర్‌లో వెళ్లిన సమయం తిరిగి వచ్చిన సమయం నమోదుచేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

**– ఆలూరు ఏడీఏ చెంగల్‌రాయుడు – ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం**

**హొళగుంద, డిసెంబరు 16, ప్రభాతవార్త;**



రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆలూరు ఏడీఏ చెంగల్ రాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని కోగిలతోట, సులువాయి గ్రామాల్లో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ చెంగల్‌రాయుడు, ఏఓ ఆనంద్ లోకాదళ్, ఏఈఓ విరుపాక్షి, ఆత్మ(ఏటీఎం) మధుమోహన్, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఏడీఏ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఉపయోగాలు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. రైతులు పంటల మార్పిడి చేసుకోవడం వల్ల పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. నానో యూరియా, నానో డీఏపీల ఉపయోగాలను తెలియజేవామన్నారు. అలాగే వివిధ రకాల పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షన చర్యల గురించి తెలియజేశామన్నారు.

## పల్స్‌పోలియోను జయప్రదం చేయాలి..



**కోసిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఈ నెల 21వ తేది ఆదివారం నాడు జరుగుతున్న పల్స్ పోలియోను జయప్రదం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరీటి అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంఆ మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పల్స్‌పోలియోపై వ్యాక్షినేటర ్లకుశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరీటి మాట్లాడుతూ కోసిగి మండలంలో 5 సంవత్సరాల లోపు పిల్లలు సుమారు 10,122 మంది ఉన్నారన్నారు. వీరందరికి డిసెంబరు 21 అనగా ఆదివారం ఉదయం నుండే పోలియో చుక్కలు వేయాల్సి ఉంటుందనా ్నరు. ఇక శనివారం మండలంలోని ఆయా ప్రాంతాలలో పోలియో చుక్కలపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ముఖ్యంగా 21వ తేదిన పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు 22, 23 తేదీలలో కూడా ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కార్యకర్త ఈశ్వరమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు, ఎల్లప్ప, ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు, జయమ్మ, మగ ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు..

## ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..సిడిపిఓ




**పత్తికొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు పత్తికొండ సిడిపిఓ లలిత అన్నారు. మంగళవారం సిడిపిఓ మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు 5జి సెల్‌ఫోన్లను ఆమె పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మాట్లాడుతు అంగన్వాడీ కార్యకర్తలు విధి విధానాలను సక్రమంగా నిర్వహించాలని, యాప్‌లో పని చేస్తున్న ప్రతి తల్లి బిడ్డ గర్భవతులు, బాలింతలు సర్వేలు చేసి యాప్ ద్వారా నమోదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచిస్తూ అందరు సరకమంగా విధులకు మాజరు కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. సూపర్‌వైజర్లు అంబికా త్రివేణి సిబ్బంది రంగనాథ్, వినోద్, సునీత పాల్గొన్నారు.

## నేడు పి..4 కార్యాలయం ప్రారంభోత్సవం

**నందికొట్కూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఈ నెల17వ తేదీన నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పి..4 ఎమ్మెల్యే కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించడం జరుగుతుందని సంభంధిత అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

## మధ్యాహ్నభోజన పథకం తనిఖీ చేసిన ఎంపిడిఓ

**పగిడ్యాల, డిశంబరు 16, ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం మధ్యాహ్నభోజన పథకాన్ని మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలులోబాగంగా మెను ప్రకారం భోజన వసతిని విద్యార్థినీ విద్యార్థులకు కల్పిస్తున్నారా లేదాఅనీ మధ్యాహ్నం భోజన నిర్వాహకులను ఎంపిడిఓ ప్రశ్నించారు. వంటగది పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా వుంచుకోవాలనీ, అదేవిధంగా విద్యార్థుల కోసం భోజనం తయారు చేసిన వంటకాలను రుచిచూశారు. విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం మెనూప్రకారం తప్పనిసరిగా అందించాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ ఆదేశించారు.

## ఆళ్లగడ్డ ప్రజల ఆశాజ్యోతి శోభమ్మ

**చాగలమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి దివంగత ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి అని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష పేర్కొన్నారు. మంగళశారం స్థానిక నాగులకట్ట వద్ద భూమా శోభానాగిరెడ్డి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కట్‌చేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కార్యకర్తలు, అభిమానుల కోసం ఆమె చేసిన కృషిని పలువురు కొనియాడారు. అలాగే స్థానిక అంగన్వడీ క్ేంద్రంలో చిన్నారులకు మిఠాయిలు పంచారు. నందా ్యల పార్ల మెంటరీ బీసీ స్పోక్ చల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో భూమా శోభానాగిరెడ్డి జయంతి సందర బ్ంగా ఆమె చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. టీడీపీ కొలిమి ఉశేన్‌వలి,4 ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు, గుత్తి నరసింహులు, మౌలాలి, రామతీర్థం, అస్రాఫ్, నాగూర్, మధు, టైలర్ ఖాదర్, రమేష్, మండల బీసీ సంఘం నాయకులు టైలర్ బాషా, జల్సా గౌస్ ఆవుకుల ఇర్షాద్ పాల్గొన్నారు.

## 18న ఏకీకృత కుటుంబ సర్వే (యూఎఫ్‌ఎస్)పై శిక్షణ కార్యక్రమం

**రుద్రవరం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



మండలంలోని అధికారులందరికి తెలియజేయడమే మనగా 18,12-2025న ఉదయం 10 గంటలకు ఏకీకృత కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడివో భాగ్యలక్ష్మి మంగళవారం తెలిపారు.ఆమె మాట్లాడుతూ శిక్షణకు అధికారులు అందరు హాజరుకావాలన్నారు. మండలంలోని 16 సచివాలయాల సిబ్బందికి తెలియజేయడమేమనగా ఏకీకృత కుటుంబ సర్వేపై 17-12-2025న మండల పరిషత్ సమావేశ భవనంలో ఉదయం 10 గంటలకు పిడివోస్ మహిళా పోలీసులకు, విఆర్వోలకు, మధ్యాహ్నం 2 గంటలకు డిఏడబ్ల్యుఈఎఫ్ అసిస్టెంట్ సర్వేయర్లకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు, 18-12-2025న ఉదయం 10గంటలకు ఎఎన్‌ఎంలకు వ్యవసాయ అసిస్టెంట్‌లకు ఏకీకృత కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. అందరు ఈశిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. సచివాలయ సిబ్బంది ఉదయం సమావేశానికి హాజరగు వారు మధ్యాహ్నం సచివాలయం నందు బయోమెట్రిక్ వేయాలన్నారు. మధ్యాహ్నం సమావేశానికి హాజరయ్యేవారు ఉదయం సచివాలయం నందు బయోమెట్రిక్ వేయాలని ఆమె అదేశించారు.

## నేడు ఆత్మకూరులో విద్యుత్ అదాలత్

**పాములపాడు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు నేడు ఆత్మకూరులో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏడి రామసుబ్రమణ్యం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ అదాలత్ కార్యక్రమానికి చైర్మన్ విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు జి మధుకర్, సాంకేతిక సభ్యులు ఎ శ్రీనివాస్ బాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి హాజరవుతారన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా 66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలు

**రుద్రవరం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్స వాల కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ సమావేశ భవనంలో దివ్యాంగుల వారోత్ స వ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీడివో భాగ్యలక్ష్మీ, వైసీపీ నాయకులు బైరి బ్రహ్మం హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతులను ప్రోత స్హించడం జరిగింది. మండలంలోని వికలాంగులందరికి పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంలో అధికారులు చొరవతీసుకోవాలని పనికి ఆహారపథకంలో వికలాంగులకు అవకాశం కల్పించాలని వికలాంగుల చట్టాలను కఠినంగా అమలుచేయాలని వారు కోరారు. ఈఅంశాల మీద ఎంపీడివో భాగ్యలక్ష్మి స్పందించి వికలాంగులకు న్యాయం చేస్తానని హామి ఇవ్వడం జరిగిం దన్నారు. పలువురు దివ్యాంగుల నాయకులు, దివ్యాంగుల అదరణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియదాసు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివనాగమ్మ, అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సుధాకర్, మండల అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, సెక్రెటరీ సత్తార్, గ్రామ అధ్యక్షులు బాల యల్లప్ప, డిపి మస్తాన్‌వలి, రంగస్వామి, రంగనాయకులు, దేవగుడి రసూల్, చిట్టి తల్లి, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## తక్షణమే పేస్కేల్ జీతాలు పెంచాలి




**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గ్రామ రెవిన్యూ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వ వెంటనే పేస్కేల్ జీతాలు పెంచాలని అలాగే అర్హత ఉనన వీఆర్‌ఏలకు వీఆర్వోగా, రికార్డ్ అసిస్టెంట్‌గా ప్రమోషన్లు ఇవ్వాలని గ్రామ సేవకుల సంఘం జిల్లా నాయకులు రవి, జిల్లా నాయకులు విజయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఎం.డి.గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటలింగం డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద వీఆర్ఏ.లు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతు రెవెన్యూ వ్యవస్థలో దాదాపుగా 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులుగా పని చేస్తున్నారని, వెవిన్యూ శాఖలో సుదీర్ఘ కాలం నుండి చాల తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని ప్రజలతో నిత్య సంభంధాలు కలిగి ఉండి డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారించడంలో గ్రామ సేవకులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం వీఆర్‌ఏలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని, ఉన్న డీఏలను కూడ ఉపసంహ్మారించుకోమని రికవరీ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రావడంతో కూడా మాపట్ల చిన్నచూపు చూస్తు గ్రామ రెవిన్యూ సహాయకులను పట్టించుకోవడం లేదని కావున వెంటనే అర్హతను బట్టి పదోన్నతులు, వేతనాలు పెంచి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం వెంకటేశ్వర్లు, ఓబులేష్, లక్ష్మన్న, నాగేశ్వరరావు, శంకర్,రక్షకుడు, ముర్తుజావలి, నాగన్న, సలాం పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు అనే అంశంపై వ్యాసరచన పోటీలు



**కర్నూలు విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మేధా జాతీయ వెబినార్‌లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన మరియు మౌఖిక ప్రదర్శన పోటీల్లో క్లస్టర్ యూనివర్శిటిలోని సిల్వర్ జూబ్లి పొలిటికల్ సైన్స్ థర్డ్ ఇయర్ మూడవ సంవత ్సరం బిఏ విద్యార్థి లక్ష్మీనరసింహా రెండవ బహుమతితో పాటు రూ.1500 నగదు బహుమతి గెలుచుకున్నారు. ఈజాతీయ వెబినార్‌ను అద్దంకిలోని కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క లైఫ్ సైన్సెస్ మరియు కంప్యూటర్ సైన్సు విభాగాలు గుంటూరులోని సెయిట్ అన్స్ మహిళా కళాశాల సహకారంతో సంయుక్తంగా నిర్వహించాయి. ఈకార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ సంస్థల నుంచి విద్యార్థులు పాల్గొనగా కృత్రిమ మేధస్సుతో జీవశాస్త్ర అవకాశాలు అనే అంశంపై పోటీలు నిర్వహించబడ్డాయి. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ జి శ్రీనివాసులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా.హెచ్ అక్తర్ బాను, డీన్ ఎగ్జామినేషన్స్ డా.నాగరాజు శెట్టి, నరసింహులు అభినందించారు.

## చిత్రాలు-ఉల్లాస అభ్యాసన ద్వారాలు



**పత్తికొండ,డిసెంబరు 16,ప్రభాతవార్త:** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చక్కటి ఆకర్షణీయమైన అందమైన చిత్రాలు విద్యార్థులను ఉల్లాస విద్య వైపు నడిపిస్తుంటాయి. ఇటువంటి భోధన విధాన మార్గమును ఎంచుకున్నారు, ఉపాధ్యాయులు మారుతి మాట్లాడుతు ప్రాథమిక స్థాయి విద్యార్థులు చిత్రాలు చూసిన వెంటనే వారు నిజ జీవితంలో చూసిన అనుభవాలు గుర్తుకు వస్తాయి అని ఇత్రాల ద్వారా నేర్చుకునే అంశాలు మానవ మెదడులో ఎక్కువ కాలం గుర్తు ఉంటాయని ఆయన తెలిపారు. ఆకర్షణీయమైన చిత్రాల వల్ల విద్యార్థులో జ్ఞాపకశక్తి నేర్చుకునే అంశాల పట్ల ఆసక్తి ప్రేరణ కలుగుతాయని, చిత్రాలు చూసి మాట్లాడడంద్వారా విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన శక్తి పెంపొందుతుందని ఆయన తెలిపారు.

## పాతమడుగుల గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా గుర్తించాలి

**కొత్తపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని పాతమడుగుల గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ నియోజకవర్గ ఇంచార్జీ పెరుగు నాగలక్ష్మిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయం నందు ఏపీడివో మేరిగా గ్రామస్థులు శీలం లింగన్న, జానాల గూడెం సుధాకర్‌లతో కలిసి ప్రత్యేక పంచాయితీ డిమాండ్‌తో కూడిన పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాతమడుగుల, కపిలేశ్వరం, జానాలగూడెం, సిద్దేశ్వరం, బలపాల తిప్ప గ్రామాలు కలిసి ఎర్రమఠం పంచాయితీలో మజరా గ్రామాలుగా ఉన్నాయన్నారు. ఈప్రాంతాలు నల్లమల అటవీప్రాంతంలో ఉండడం వల్ల జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం, కపిలేశ్వరం గ్రామాలు ఎర్రమఠం గ్రామ సచివాలయానికి రావాలంటే 15కిలోమీటర్లు రావాలని బస్సు సౌకర్యం, ఆటో రవాణ సౌకర్యం ఈగ్రామాలకు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వసో్తందనా ్నరు. కార్య క్రమంలో గ్రామస్థులు తెలుగు రమణయ్య, బాల పుల్లయ్య, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్, ఈగల్ సంయుక్త ఆధ్వర్యంలో..



**నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో ఈగల్ టీమ్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల , ఈగల్ ఉమ్మడి జిల్లా సబ్ ఇన్‌స్పెక్టర్ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను రామకృష్ణ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల, గురురాజ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు డ్రగ్స్‌కుదూరంగా ఉండడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని వివరించారు. "డ్రగ్స్ వదు లైఫ్ ముద్దు" సే నో టు డ్రగ్స్ అనే నినాదాలతో విద్యార్థులను మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వాములుగా మారాలని పిలుపు నిచ్చారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు యువతలో మంచి మార్పు తీసుకువచ్చేలా దోహద పడతాయని నిర్వాహకులు తెలిపారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య అధ్యక్షతన ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్‌సభ్యురాలు, ప్రముఖ గైనకాలజి డా.అరుణకుమారి, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాష అతిథులుగా హాజరయి ప్రసంగించారు. పాలిటెక్నిక్ కళాశాలలోజరిగిన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్, శైలేంద్ర అధ్యక్షత జిల్లా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ అఫీసర్ శంకర్ నాయక్, రోటరీ ఇన్నర్‌వీల్ చైర్మన్ మల్లీశ్వరీ, రెడ్‌మెంబరు వసుందరదేవి హాజరయి ప్రసంగించారు. గురురాజ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో కో ఆర్డినేటర్ సుబ్బరావు అధ్యక్షతన వసుంధరదేవి ఈగల్ సృజన్ కుమార్, మాసుం వలి, ప్రసాద్, మనోహర్ పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన ఘనత సి.ఎం.చంద్రబాబుదే..

**తుగ్గలి,డిసెంబరు 16,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని టిడిపి మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు గత ఐదేళ్ళు వైసిపి ప్రభుత్వంలో నాయకులు దోచుకొని రా ష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆమె ధ్వజమెత్తారు. అలాంటి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి చూపించారని ఆమె తెలిపారు. త్వరలోనే రాష్ట్ర సి.ఎం. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేసేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం అమ్మ ఒడి పథానికి ఇంటిలో ఒకరికి మాత్రమే ఇచ్చారని, నేడు కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంత మంది చదువునే వారు ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పత్తికొండ నియోకవర్గంలో శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని ఆమె తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ విధానంను ఉపసంహరించుకోవాలి




**గోనెగండ్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త :** కూటమీ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ విదానంను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదిర్శ షాబీర్‌బాషా డిమాండ్ చేశారు.మంగళవారం గోనెగండ్లలోని డిగ్రీకళశాల యందు ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రవేటీకరణ చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పీపీపీ విదానంను అమలు చేస్తే ప్రతిభ కలిగిన వందలాది మంది పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వ హయంలో 17 వైద్య కళాశాలల నిర్మాణా నికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం చేస్తే అప్పటి సీఎం 14 కళాశాలలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. విద్యా మంత్రి నారాలోకేష్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తు ఈ నెల 18న ఆదోని మెడికల్ కళాశాల యందు చేపడుతున్న ఆందోళన కార్యక్రమంకు వందలాదిమంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సంఘం నాయకులు అభిషేక్, సాయి, కృష్ణ, హర్షద్, శరత్, బాబు, ఇలియాస్, మజీద్, సుధాకర్, పాల్గొ్నన్నారు.

## రైతులకు సరిపడ యూరియా అందులోబాటులో ఉంది

**గోనెగండ్ల,డిసెంబరు,16,ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు డివిజన్‌లోని నాలుగు మండలాల రైతులకు సరపడ యూరియా ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఉందని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్‌లోని ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేశారని అందుకు సరిపడ యూరియా స్టాక్ ఉందన్నారు.యూరియా కావలసిన రైతులకు రైతు సేవా కేంద్రల దగ్గర నుంచి సహకార సంఘాల ద్వార పొందవచ్చునన్నారు.ఇప్పటి వరకు గోనెగండ్ల మండలంలో 812 టన్నులు,ఎమ్మిగనూరు లో 312 టన్నులు,నందవరంలో 126 టన్నులు,మంత్రాలయం మండలంలో 89 టన్నులు రైతులకు సరఫర చేయడం జరిగిందన్నారు.రైతులకు కావాలి ్సన యూరియా ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వార ఇండెంట్ పెట్టి రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో హేమలత పాల్గొ్నన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, జిల్లా కలక్టర్ రాజకుమారి గణియా**

**ఆళ్లగడ్డ, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ఆళ్లగడ్డలో 50పడకల సామాజిక ఆసుపత్రి నిర్మించడం జరిగిందని త్వరలో ఆళ్లగడ్డలో ఒకట్రామా సెంటర్‌కు కృషిచేస్తానని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డలో రూ.8 కోట్లతో నిర్మించిన 50పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, జిల్లా కలెక్టర్ రాజకుమారిలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ పేదలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా వైద్యసేవలు అందుతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసుపత్రిని రూ.8 కోట్లతోపూర్తిచేయడం జరిగిందన్నారు. త్వరలో ఆళ్లగడ్డ ఆసుపత్రిలో ఒక ట్రామా సెంటర్‌ను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని హామి ఇస్తున్నట్లు తెలిపారు. భూమా శోభానాగిరెడ్డి ఆశయం మేరకు ఆమె జయంతి రోజు 50 పడకల ఆసుపత్రి ప్రారంభించడం చాల సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం కేవలం శిలాఫలాలకు మాత్రమే పరిమితం అయిందని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆసుపత్రినిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ ఆసుపత్రిని చాల చక్కగా అన్ని సదుపాయాలతో నిర్మించడం హర్షణియం అన్నారు. ఆళ్లగడ్డ ఆసుపత్రిలో డెలివరీలు కూడ 80 నుంచి 100 వరకు జరుగుతున్నాయని ఎక్కువగా నార్మల్ డెలివరీలు జరుగుతున్నాయని ఇలాగే అన్ని మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందించాలన్నారు. మన జిల్లాలో 56 పిహెచ్‌సిలు, 19 యూపిహెచ్‌సిలు, 11 కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, రెండు ఏరియా ఆసుపత్రులు ఉన్నాయని అన్నింటిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడివో నూర్జహాన్, కమిషనర్ కిశోర్, కాంట్రాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా షేక్ వాహిద్ హుస్సేన్

**కర్నూలు డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి**



తెలుగు దేశం రాష్ట్రా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో వివిధ జిల్లాలకు అధ్యక్షుల నియామకం చేపట్టింది ఇందులో భాగంగా కర్నూలు పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గా షేక్ వాహిద్ హుస్సేన్ ను నియమించింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ అయినా తొక్కారెడ్డి కి తెలుగు దేశం పార్టీ టికెట్ నిరాకరించడంతో అధిష్టానం ఆయనను జిల్లా అధ్యక్ష పీఠాన్ని కట్టబెట్టి బుజ్జగించిన విషయం తెలిసిందే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం చేపట్టింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా అధ్యక్షులుగా షేక్ వాహిద్ హుస్సేన్ ను నియమించింది.



# ఆళ్లగడ్డ సబ్ ట్రెజరి కార్యాలయంలో జిల్లా అధికారుల తనిఖీలు

**ఆళ్లగడ్డ డిసెంబరు16, ప్రభాతవార్త :**



ఆళ్లగడ్డ పట్టణం లోని సబ్ ట్రెజరి కార్యాలయాన్ని మంగళవారం జిల్లా సబ్ ట్రెజరి అధికారి లక్ష్మిదేవి బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం లోని వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆడిట్ లో ఒకే ఖాతాలో కొన్ని మొత్తాలు వచ్చి పడ్డాయని ఆడిట్ అధికారలు గుర్తించి మాకు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో ఈ వ్యవహారం పై ఒక టీంను ఏర్పాటు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఇందులో ఆహోబిలంలో పని చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ ఖాన్ దొంగ ఖాతాలను సృష్టించి 54 బిల్లులు ద్వారా కోటిన్నరకు పైగా డబ్బులు తీసుకోన్నాడని తెలిందన్నారు. ఇందుకు సంబంధించిన ముగ్గురు అధి కారులపై శాఖ పరమైన చర్యలు తీసున్నామన్నారు. అలాగే ప్రభుత్వ సోమ్ము స్వాహా అయినందువల్ల ఈ విషయాన్ని పోలీసు అధికారులకు పిర్యాదు చేశామనీ, దీనిపై పోలీసుల దర్యాప్తు కూడా ప్రారంభ మైందన్నారు. ఇప్పటి వరకు కోటి 16 వేలు బిల్లులు డ్రాచేశారని తేలిందని ఇంకా ఏమైనా బిల్లులు డ్రా చేశారా అన్న దానిపై కూడా ఆరా తీస్తు న్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి దర్యాప్తు చేసి ఇంకా దొంగ ఖాతాలు ఏవైనా ఉన్నాయా ఎంత మేర సోమ్ము స్వాహా చేశారో తెసుస్తోందనీ ఆమె తెలిపారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**మంత్రాలయం, డిసెంబరు 16, ప్రభాతవార్త;**

ప్రభుత్వం పంపిణీ చేసిన పీడీఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకుని మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9;30 గంటల సమయంలో మాధవరం చెక్‌పోస్టు వద్ద రెవెన్యూ అధికారులు జనార్ధన్, రంగస్వామికి రాబడిన సమాచారం మేరకు వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఆదోని వైపు నుంచి ఒక లోడు లారీ (సీజీ08 ఏటీ 9981)లో టార్పిలిన్ 700 సంచుల పీడీఎస్ రైస్‌ను టార్పాలిన్ కప్పి తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. లారీ డ్రైవర్ షేకులాల్ కుల్దీప్, క్లీనర్ రీతిక్ సాహులను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. వారి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రమని, శివ ట్రాన్స్‌పోర్టు అనే వ్యక్తి చెప్పిన మేరకు లారీని బాడుగకు తీసుకుని ఆదోనికి చెందిన సతీష్‌కుమార్ వద్దకు పంపగా, అక్కడ ఆదోనిలో సతీష్‌కుమార్ అనే వ్యక్తి లారీలో 700 సంచుల పీడీఎస్ రైస్‌ను లోడు చేసి పంపించాడన్నారు. వాటి బరువు 34 వేల కేజీలు ఉంటుందన్నారు. తర్వాత ఇద్దరు కలిసి లోడు లారీతో పాటు ఛత్తీస్‌ఘడ్‌కు వెళ్తూ ఉండగా మాధవరం చెక్‌పోస్టు వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

# వైభవంగా అయ్యప్పస్వామి దీపోత్సవం



**బేతంచెర్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

అయ్యప్పస్వామి మాలాధారులు మంగళవారం సాయంత్రం పట్టణ పురవీధుల గుండా అయ్యప్పస్వామి దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి భజన చేస్తు పట్టణ పురవీధుల గుండా ఉత్సవం నిర్వహించారు. అనిల్ కోలాట బృందం భక్తిగేయాలను అలపిస్తు భక్తులను అలరించారు. స్వామివారిని భక్తులు దర్శించుకొని తన్మయులు అయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో గురుస్వాములు, అయ్యప్పమాలాధారులు, అధికంగా పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం ...

**: మట్టి ఖర్చులకు 10 వేలు ఆర్థిక సాయం చేసిన ప్రదీప్ రెడ్డి**

**పెద్దకడబూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కోరి లింగన్న అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి మంగళవారం స్థానిక వైసీపీ నాయకులు మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గజేంద్ర రెడ్డిలతో కలిసి కోరి లింగన్న మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరి లింగన్న పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారని అతని ఆకస్మిక మరణం బాధాకరమని లింగన్న కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా వైసిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మట్టి ఖర్చులకు గాను పది వేలు రూపాయలు ఆర్థిక సాయం చేశారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు గంటల వివిధ లోనే ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన లింగన్న మృతి దేహం పై భార్య పిల్లలు అన్న పడి రోదిస్తున్న పలువురిని కంటతడి పెట్టించింది



# ఆదోని జిల్లా సాధనకై.. వైఎస్సార్సీపీ పోరాడుతోంది

**– వైఎస్సార్సీపీ ఆదోని పట్టణాధ్యక్షుడు బి.దేవా**
**– అసత్య ప్రచారాలు మానుకోవాలి**

**ఆదోనిటౌన్, డిసెంబరు 16, ప్రభాతవార్త;**



ఆదోని జిల్లా సాధనకై వైఎస్సార్సీపీ ఐక్యంగా పోరాడుతోందని, బీజేపీ నాయకులు కావాలనే వైఎస్సార్సీపీ నాయకులపై దుష్ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవా, నాయకులు చలపతి, దేవదాసు, గంగాధర్, తాయన్న అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయులు కొందరు ఆదోని జిల్లా కాకుండా వైఎస్సార్సీపీ పార్టీ అడ్డుపడుతుందని, బైపాస్ రోడ్డు కూడా 2023లో మంజూరైతే పది నెలలు ఆలస్యం చేసి అరకొర పనులతో చేశారని వైఎస్సార్సీపీపై విమర్శలు చేయడం తగదన్నారు. వైఎస్సార్సీపీ ఆదోని జిల్లా సాధన కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. ఎక్కడ కూడా వెనుకడుగు వేసే పరిస్థితి లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్పా కూటమి ఎమ్మెల్యే పార్థసారథి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. 2023లో బైపాస్ పనులు జరిగే సమయంలో రైతులు ప్లాట్ల యజమానులు అడ్డుపడి కోర్టుకు, జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లారన్నారు. నేషనల్ హైవే కమిటీ వారు రైతులతో మాట్లాడి ఒప్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా పార్థసారథి ఎన్నికై 18 నెలలు దాటిపోయినా ఇంతవరకు ఆదోనికి ఒక్క అభివృద్ధి అయినా చేశాడా అని ప్రశ్నించారు. అబద్దాల మాటలతో కాలయాపన చేస్తున్నాడే తప్పా ఎమ్మెల్యే పార్థసారథి చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి సీఎం చంద్రబాబునాయుడు, ప్రధాని మోదీతో కలిసి ఆదోని జిల్లా కావాలని గట్టిగా అడిగితే ఆదోని జిల్లా అవుతుందన్నారు. అలాగాకుండా ఎమ్మెల్యే పార్థసారథి కాలయాపన చేస్తున్నాడన్నారు. మీ ఎమ్మెల్యేలకు జిల్లా తీసుకురావడం చేతకాదన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ ఐక్యంగా ఆదోని జిల్లా సాధనకై ఉద్యమిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఉప్పరి నారాయణ, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు నల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, తాయన్న, ప్రచార అధ్యక్షుడు నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏసోబు, కామాక్షి తిమ్మప్ప, నాగార్జున, ఎరుకల రమేష్, బాబా ఫక్రుద్దీన్, శివ, ఉచ్చీరప్ప, మణి, చిన్న వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు క్రికెట్ కిట్టు అందజేసిన.. బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయుల కోసం బనగానపల్లెపట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి క్రికెట్ కిట్టును ఉచితంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మండల, డివిజన్, జిల్లా రాష్ట్రస్థాయి విభాగాల్లో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తుంది అందులో భాగంగా ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు, ఉపాధ్యాయునీలకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రికెట్‌పోటీల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయుల కోసం బీసీ రాజారెడ్డి సొంత డబ్బుతో క్రికెట్ కిట్టును అందజేశారు. బనగానపల్లె టీమ్ మండలస్థాయిలో విజయంసాధించి డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. క్రికెట్ కిట్ అందజేసిన బీసీ రాజారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా..

**కర్నూలు డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:**

విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఖివిజిబుల్ పోలీసింగ్ఖి కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన...ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు...రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు...మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.



# ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం ఆగదు



**ఆలూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

అన్ని విధాల వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా ప్రకటించాలని జేఏసీ కన్వీనర్ రఘురామయ్య, సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు, సర్పర్ మౌల డిమాండ్ చేశారు. మంగళవారం ఆలూరులో 5వ రోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో హత్తిబెళగల్, గ్రామస్తులు, విద్యార్థులు కూర్చోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదోని జిల్లా అయితే పరిపాలన సౌలభ్యంతో పాటు అనిన రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆదోని జిల్లా ప్రకటన చేసేందుకు చొరవ చూపాలన్నారు. దీక్షలో గ్రామస్తులు ఈరన్న, విశ్వేశ్వస్వామి, ధనుంజయ్, మునెప్ప, రాజశేఖర్, హనుమంతపప, లక్ష్మినారాయణ, చంద్ర, మస్తాన్ పాల్గొన్నారు. దీక్షలో ఉన్న వారికి జేపీసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, రామాంజి, చాపల గోపాల్, చంద్రకాంత్‌రెడ్డి, మునిస్వామి సంఘీబావం తెలిపారు.

# ఎఫ్ .ఎల్. ఎన్. మరియు 100రోజుల ప్రణాళిక పరిశీలన : డీఈఓ

**కర్నూల్ సిటీ: డిసెంబర్ 16: ప్రభాతవార్త:**

జిల్లా పరిధి లోని ఎంపీపీఎస్ ఓర్వకల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖా ధికారి ఎల్ సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీపీయస్ ఓర్వకల్ పాఠశాల లో అమలౌతున్న ఎఫ్ ఎల్ ఎన్ పరీక్షలను పరిశీలించి సూచనలు చేశారు. మండల పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నమడకల విద్యార్థులతో మాట్లాడి 100రోజుల ప్రణాళిక అమలు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ స్లిప్ టెస్ట్ 2 పరీక్ష ను పరిశీలించి సూచనలు చేశారు. అంతేకాకుండా ఓర్వకల్ ఎంఆర్ సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈయనతో పాటు జిల్లా ఉపవిద్యాధికారి శ్రీధర్ బాబు, ఓర్వకల్ మండల విద్యాధికారి ఓంకార్ యాదవ్ వున్నారు.



# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే

**తుగ్గలి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని జి.ఎర్రగుడి గ్రామంలో బెంగుళూరు..మంత్రాలయం ప్రధాన రహదారి మరమ్మత్తుల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. రూ.5 కోట్లతో ప్రధాన రహదారి మరమ్మత్తులను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమాలను, అభివృద్ధిని గాలికి వదిలి వేశారన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ ఈఈ పద్మనాభరెడ్డి, డీఈఈ శివరుద్రాకుమార్, ఏఈఈ సునీల్‌కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, గిరిజన సలహాదారుడు వెంకటపతి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, రైతు సంఘం నాయకుడు మనోహార్‌చౌదరి, రాష్ట్రనాయకుడు తిమ్మయ్య చౌదరి, మాజీ సర్పంచ్ బీసీ వెంకటస్వామి, మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాక్షుడు వెంకటరాముడుచౌదరి, సోసైటి చైర్మన్ అప్పవేణు, ఎస్టీసెల్ జిల్లా నాయకులు రామునాయక్, జొన్నగిరి సర్పంచ్ ఓబులేషు, మిద్దె రవి, మీదె వెంకటేష్, మనోహార్, గోవిందు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహాస్వామి ఆలయానికి.. రూ.37.66 లక్షల ఆదాయం



**బేతంచెర్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలిసిన శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహాస్వామి ఆలయానికి హుడిల ద్వారా రూ.37,66,502ల ఆదాయం చేకూరినట్లు దేవాదాయశాఖ ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు, దేవాదాయశాఖ అధికారి జనార్ధన్ మంగళవారం తెలిపారు. ఆలయంలోని వివిధ హుండిలకు భక్తుల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించడం జరిగింది. ఇందులో భాగంగా నగదుతో పాటు 1.20 గ్రాముల బంగారం, 660.10 గ్రాముల వెండి వచ్చినట్లు వారు తెలిపారు. అలాగే నిత్యాన్నదాన సత్రంలోని హుండి ద్వారా రూ.46,902ల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. స్వాతి నక్షత్ర వేడుకల్లో భాగంగా సుదర్శనహోమం, నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామివారికి ప్రత్యే అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**– టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**
**– రూ.8.36 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



**మంత్రాలయం, డిసెంబరు 16, ప్రభాతవార్త;**

ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపన్నహస్తం లాంటిదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టీడీపీ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం తదితర నాలుగు మండలాల్లోని 24 మంది లబ్ధిదారులకు రూ.8,36,310 విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. నిరుపేదలు ఎవరైనా తమను సంప్రదించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చావడి వెంకటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సి ఐ శ్రీరాం బదిలీ..

**ఆదోని క్రైమ్ డిసెంబరు 16, ప్రభాతవార్త:**



ఆదోని వన్ టౌన్ సిఐ శ్రీరామ్ బదిలీ, ప్రొద్దుటూర్ కు బదిలీ అయిన సిఐ శ్రీరామ్ త్వరలో మున్సిపల్ పంచాయతీ ఎన్నికల నగారా మోగే వేళలో, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉమ్మడి కర్నూలుజిల్లా వాసి కాబట్టే ఇక్కడ విధులు నిర్వహించకుండదని నిబంధనలు ప్రకారమే బదిలీ అయినట్టు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు అని తెలుస్తోంది

# నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

**కొత్తపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



ఇంట్లో ఉన్న దస్తులు, ఇతర వస్తువులకు నిప్పంటించుకొని ఆ మంటల్లోపడి ఓ వ్యక్తి ఆత్మహత్యచేసుకున్న సంఘటన మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ జయశేఖర్ తెలిపిన వివరాల మేరకు దేవదాసు (41) కొన్ని సంవత్సరాల నుంచి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వాటి చికిత్స కోసం పొలం సాగుకోసం అప్పులు చేశారు. ఏటకేట అప్పులు పెరుగుతుండడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఏవరు లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకొని వస్తు సామాగ్రి దస్తులకు, నిప్పు పెట్టుకున్నారు. బయట నుండి మంటలు గమనించిన స్థానికులు తలుపులు తెరిచేసరికి మంటల్లో కాలిపోయి మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతుడి అన్న పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లె ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

# వృద్ధుడు ఆత్మహత్య - కేసు నమోదు

**బేతంచెర్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన బోయ రాముడు (71) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని కుతూరు లక్ష్మిదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. గత కొంతకాలంగా ఒంటరి తనాన్ని భరించలేక జీవితంపై విసుగుచెందిన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.